


# నవభూమి వరంగల్

అనుబంధం

15 ఏప్రిల్,2025 మంగళవారం పేజీలు:9

www.epaper.navabhoomi.in


## బీఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్

# జయంతి వేడుకలు

- పాలకుర్తి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్
- పాలకుర్తి తాజా మాజీ జడ్పిటిసి పుస్కూరి శ్రీనివాస్ రావు



**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 14** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్ అంబెద్కర్ విగ్రహనికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ ఎస్ మండల అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్ మాట్లాడుతూ..కోట్ల మంది జీవితాల్లో వెలుగు నింపి అక్షరాన్ని ఆయుధంగా మలిచి జ్ఞానాన్ని ప్రపంచ ఎల్లలు దాటించిన మహెూన్నత మూర్తి, నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్. డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ పటిష్ట రాజ్యాగం వల్లే దేశం సుస్థిరంగా ఉంది. సమ సమాజ స్థాపన కోసం, సమానత్వం కోసం అంబెద్కర్ కృషి ఎనలేనిదని,చిన్న రాష్ట్రాలతోనే అభివృద్ధి సాధ్యం అని చెప్పింది డాక్టర్ బీ.ఆర్ అంబేద్కరే అని ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాటలోనే పయనించి దశాబ్దాల తెలంగాణ స్వరాష్ట్ర కాంక్షను సీఎం కేసీఆర్ నేతృత్వంలో సాకారం చేసుకున్నామని,నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి తాజా మాజీ జడ్పిటిసి పుస్కూరి శ్రీనివాస్ రావు,మాజీ చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు,ఎఫ్ఎస్సి చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి ఎఫ్ఎస్సి వైస్ చైర్మన్ కారపోతుల వేణు,మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, బీఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గుగ్గిళ్ళ యాకయ్య, పాలకుర్తి పట్టణ అధ్యక్షులు కడుదుల కర్ణాకర్ రెడ్డి,పుస్కూరి కలింగారావు,మాటూరి యాకయ్య, బానోత్ మహేందర్ నాయక్, జరుపుల బాలు నాయక్, ఎడవెల్లి కృష్ణ, గణపురం సురేష్, దొంతమల్ల గణేష్,తాడెం రవి, కారుపోతుల వెంకటయ్య, ఎండి యాకుబ్, ఎండి రాజ్ మహమ్మద్, గాదెపాక శ్రీనివాస్, గడ్డం కిరణ్, లాకావత్ నాగరాజు,లాకావత్ సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని

# రక్షించుకుందాం



## సమానత్వ సాధనే మహనీయులకు

# నిజమైన నివాళి



**మహబూబాబాద్ టౌన్ ఏప్రిల్ 14, నవభూమి ప్రతినిధి:** పూలే, అంబేద్కర్ ఆలోచన విధానాన్ని విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఏర్పడిందని ఆ బాధ్యతను మేధావులు, ప్రజా సంఘాలు నిర్వర్తించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు సిద్ధోజు కవిత, మైస శ్రీనివాస్ అన్నారు. ఏప్రిల్ నెలను మహనీయులు జన్మించిన మాసంగా పరిగణిస్తూ టీపీటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహనీయుల స్మృతిలో మార్నింగ్ వాక్ నిర్వహించారు. విప్లవ విద్యార్థి కెరటం జార్జి రెడ్డి వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ స్టేడియంలో నివాళులర్పించారు. అనంతరం మహనీయులను స్మరిస్తూ వాకింగ్ నిర్వహించారు. రైల్వే స్టేషన్ వద్ద బాబు జగ్జీవన్ రాం విగ్రహానికి, ఇల్లందు రోడ్ లోని మహాత్మా జ్యోతి బా పూలే విగ్రహానికి, కోర్టు ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ మహనీయుల జయంతులు, వర్ధంతుల సందర్భంగా వారిని స్మరిస్తున్న పాలకులు ఆచరణలో వారు సూచించిన మార్గానికి భిన్నంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. పూలే, అంబేద్కర్, జార్జి రెడ్డి ముగ్గురూ కులవాదాన్ని,మత వాదాన్ని ఎదిరించి మతోన్మాదానికి, మనువాదానికి వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు. ఇప్పటికీ దేశంలో మనువాద ప్రమాదం కొనసాగుతుందని ఆ మహనీయుల స్ఫూర్తితో దానిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాజకీయ, సామాజికార్థిక సమానత్వాన్ని సాధించినప్పుడే పూలే, అంబేద్కర్ లకు నిజమైన నివాళి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ సీనియర్ నాయకులు సోమ విష్ణువర్ధన్, రాష్ట్ర కౌన్సిలర్లు చుంచు శ్రీశైలం, ఎ సువర్ణ, జిల్లా నాయకులు చీకటి ఉపేందర్, రాచకొండ ఉపేందర్, సంగ శ్రీనివాస్, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు మండల వెంకన్న సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, టిపిజేఏసీ జిల్లా అధ్యక్షులు మామిడాల సత్యనారాయణ,రిటైర్డ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మైస నాగయ్య సామాజిక పిల్లల సంరక్షణ ఉద్యమకారులు క్రాంతి కుమార్, ఆర్టీసీ కార్మిక నాయకులు లక్ష్మయ్య, కాలోజీ వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ వెంకట్రెడ్డి ,మైతే ఇస్లామీయ నాయకులు సత్తార్, సిపిఐ ఎంఎల్ డివిజన్ నాయకులు హెచ్ లింగయ్య, పి వై ఎల్ నాయకులు సామ. పాపయ్య చైతన్య పిడిఎస్యు రాష్ట్ర నాయకులు మధు జిల్లా నాయకులు నాగరాజు, మహేష్, టి పి టి ఎఫ్ సీనియర్ నాయకులు యాదగిరి, వివిధ మండలాల బాధ్యులు వై యాకయ్య, సారెడ్డి లింగారెడ్డి, గణపురం బిక్షపతి, గుండ్ల విజయ్ కుమార్ సజ్జనం విద్యాసాగర్, బాబురావు, బావు సింగ్, తీగల రమేష్ %ఖ%. వెంకటేశ్వర్లు, నాయకులు దైద వెంకటేశ్వర్లు, తల్లాడ శ్రీనివాస్ బి శ్రీనివాస్, కె వెంకటేశ్వర్లు కొడెం శ్రీనివాస్, రవీందర్, జి మురళి, జీ సరిరామ్, డి మల్లయ్య, సురేష్, జబర్ లాల్, జి ప్రకాశం, దబ్బ నరేష్, రఫిక్ సోమ రవి, గూడూరు నాగేశ్వరరావు, మధుసూదన్ రావు ధనుంజయనాయుడు, రహీముద్దీన్, నునావత్ కృష్ణ, బానోత్ శంకర్, జి నాగరాజు, ఉస్మాన్, కొండ్లె రాము, గోపి, రామకృష్ణ పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**కాటారం,ఏప్రిల్ 14 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాటారం వైద్యాధికారి డాక్టర్.ఎం మౌనిక ఆద్వర్యంలో సోమవారం రోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.కాటారం ఆరోగ్య వైద్య సిబ్బందికి భారత రాజ్యాంగ సృష్టికర్త శ్రీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను తెలియజేశారు.అంబేద్కర్ జీవితం సామాజిక న్యాయానికి ప్రతీక గా నిలుస్తుందని అన్నారు.అంబేద్కర్ఆశయాలను ఆచరణలో పెడితే మనిషి మహనీయుడు అవుతారని,దేశం అభివృద్ధి చెందాలంటే పౌరుని నైతిక అభివృద్ధి నిజమైన దేశాభివృద్ధి అని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో కాటారం వైద్యాధికారి డాక్టర్.మౌనిక,హెల్త్ అసిస్టెంట్ ఈ.సమ్మయ్య,ఏఎన్ఎం జె.సునిత,ఎక్స్ రే టెక్నీషియన్ మెర్సీ,ఫార్మసిస్ట్ రసియా, ఇమ్మానియేల్ వైద్య సిబ్బంది,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**కాటారం,ఏప్రిల్ 14 నవభూమి ప్రతినిధి:**కాటారం గ్రామపంచాయతీ లోని డబల్ బెడ్ రూమ్ ఎస్టీ వాడలో క్రీ.శే పస్తం ఉప్పలయ్య గత కొద్ది రోజుల క్రితం బైక్ యాక్షిడెంట్ లో మరణించగా సోమవారం రోజున వారి దశ దిన కార్యక్రమంలో కాటారం మాజీ ఎంపీటీసీ తోట జనార్ధన్ పాల్గొని వారి కుటుంబాన్ని ఓదార్చి వారి కుటుంబ సభ్యుల కు మనో ధైర్యాన్ని నింపి,వారికి ఆర్థిక సాయం అందజేశాడు.మాజీ ఎంపీటీసీ తోట జనార్ధన్ కు ఉప్పలయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో దుర్గారావు, డబుల్ బెడ్ రూం వాడ లోని ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ రైతు మృతి

**మంగపేట,ఏప్రిల్ 14(నవభూమి):**ములుగు జిల్లా మంగపేట మండలంలో ఇటీవల కురిసిన వడగండ్ల వానకు పంట నష్టపోవడంతో ఓ రైతు పురుగు మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు.ములుగు జిల్లా మంగపేట మండలంలో ఇటీవల కురిసిన వడగండ్ల వానకు పంట నష్టపోవడంతో ఓ రైతు పురుగు మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. మొట్లగూడెం చెందిన రైతు యాలం నరసింహారావు(48) హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు.



### ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో ఘనంగా

# అంబేద్కర్ జయంతి వేడుకలు

◆ **ఎమ్మార్పీఎస్ కాటారం మండల శాఖ అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ**

**కాటారం,ఏప్రిల్ 14 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలంలోని ఇబ్రహీంపల్లి గ్రామంలో ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహానీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నామని కాటారం మండల ఎమ్మార్పిఎస్ అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ అన్నాడు.భారతీయ సమాజానికి డాక్టర్. అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శ ప్రాయమైనదిగా నిలిచిపోతుందని చెప్పారు. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య,గణతంత్ర,లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘ మని కొనియాడారు.దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమని గుర్తు చేసు కున్నారు.అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారని స్మరించు కున్నారు.అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం పని చేస్తోందని ఉద్ఘాటించారు.అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని ఎమ్మార్పిఎస్ సంఘ నాయకులు పిలుపునిచ్చారు.దళితులు అందరూ అంబేద్కర్ అడుగు జాడల్లో నడుస్తూ అందరికీ స్ఫూర్తి దాయకంగా ఉండాలని




కాటారం మండల ఎమ్మార్పిఎస్ అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీధర్,నాయకులు తాళ్లపల్లి కృష్ణ, కనుకుట్ల రవి, కోలుగురి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

◆ **తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు**



**కాటారం,ఏప్రిల్ 14 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆధ్వర్యంలో ప్రపంచ జ్ఞాని,భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డా.బాబాసాహెబ్ అంబెద్కర్ 134 వ జయంతి సంధర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం బాతాల రాజన్న భవన్ లో వారి చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు.అనంతరం ఈ కార్య క్రమానికి తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ అధ్యక్షత వహించాడు.ఈ సందర్భంగా తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామెర గట్టయ్య మాట్లాడుతూ రాజ్యాంగం నేడు దేశంలో మతతత్వ పార్టీ అయిన బిజెపి పాలనలో కనుమరుగు అయ్యే ప్రమాదం ఉందని,రాజ్యాంగంను మార్చే కుట్ర జరుగుతోందని,అలాగే రాజ్యాంగం రాసిన డా.బి.ఆర్ అంబెద్కర్ గారిని నిండు లోకసభలో దేశ హెూమ్ మంత్రి అమిత్ షా అవమానించారని గుర్తు చేశారు.ఆర్ఎస్ఎస్ భజరంగ్ దళ్ తో కలిసి బిజెపి పార్టీ లౌకికవాద, ప్రజాస్వామ్య,గణతంత్ర రాజ్యాంగాన్ని మార్చి పంచ వర్ణ వ్యవస్థను కలిగిన మనుధర్మ శాస్త్రాన్ని భారత దేశానికి రాజ్యాంగం తెచ్చే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత దేశంలో ఉన్న మేధావులు,విద్యార్థులు, బుద్ధిజీవులు,ప్రజలారా ఆలోచన చేయండి అందుకే బిజెపి పార్టీ విషయంలో చాలా జాగ్రతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్య క్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కార్యదర్శి దుబాసి పార్వతి,తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకుడు నామాల శ్రీనివాస్,యుగేందర్ సంఘీభావ వేదిక కో కన్వీనర్ అయి బాపు, తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు బూడిద లావణ్య,మల్లేష్,రమేష్,మార్క వెంకటేశ్వర్లు, తుడుం దెబ్బ జిల్లా నాయకుడు దయ్యం పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# జార్జిరెడ్డి విప్లవ స్ఫూర్తితో యువత ఉద్యమాలోకి రావాలి

◆ **భారత ఐక్య యువజనసమాఖ్య రాష్ట్రఅధ్యక్షుడు అక్కల బాపు యాదవ్**

**కాటారం,ఏప్రిల్ 14 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రంలో కా.జార్జి రెడ్డి (ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు ) వర్ధంతి సందర్భంగా సోమవారం రోజున భారత ఐక్య యువజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్ ఆద్వర్యంలో నాయకులు కా.జార్జి రెడ్డి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కా.అక్కల బాపు యాదవ్ మాట్లాడుతూ దేశంలో యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ విలువైన జీవితాలు కోల్పోతున్నారని అన్నారు.మరో వైపు దేశంలో నిరుద్యోగం పెరిగి కుల,మత,ప్రాంతీయ పార్టీ ల ఉద్యమాలకు ఆకర్షితులై నిజమైన విప్లవ ప్రజా పోరాటాలను నీరు గార్చుతున్నారని అన్నారు.కా.జార్జి రెడ్డి చూపిన విప్లవ ఆలోచనలతో భగత్ సింగ్,చేగువేరా,అల్లూరి సీతారామ రాజు,కొమరం భీం,కా.పొలం గోపాల్ రెడ్డి విప్లవ స్ఫూర్తి తో భారత ఐక్య యువజన సమాఖ్య యువతి యువకులను సంఘటితం చేస్తూ ముందుకు వెళుతుందని అన్నారు.ఈ కార్య క్రమంలో యువైఎఫ్ఐ నాయకులు మంతెన రాజశేఖర్,కల్వల సమ్మయ్య,కల్లెం రమేష్,రవీందర్ లు పాల్గొన్నారు.



## భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి

### జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో వేడుకలు





**మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 14 నవభూమి ప్రతినిధి:** భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పి. రాజేంద్రప్రసాద్ డిపిఆర్ఓ, సాంస్కృతిక సారధి కళాకారులు, జర్నలిస్టు ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ పి. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ మహోన్నత కృషిని, ఆయన సమాజానికి ఇచ్చిన అమూల్యమైన సేవలను స్మరించుకోవాలని కోరారు. ఆయన ఎంచుకున్న మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా ఉండాలని, సమానత్వం, న్యాయం, మానవతావాదం కోసం ఆయన చేసిన పోరాటం అందరికీ ప్రేరణగా నిలిచిపోతుందని చెప్పారు. జర్నలిస్టు ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమానికి హాజరై, అంబేద్కర్ గారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళడంలో పత్రికా రంగం కీలక పాత్ర పోషించాలని అన్నారు.

## ఘనంగా అబేండ్కర్ జయంతి వేడుకలు



**మంగపేట,ఏప్రిల్ 14 (నవభూమి):** ప్రపంచ మేధావి, బారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బిఆర్ అంబెడ్కర్ అందరివాడని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముఖ్య అతిధిగా హాజరైన మేడిపల్లి వెంకటేశ్వర్లు(పిఈటి సార్) అన్నారు. టి ఎం ఆర్పీ ఎస్ జిల్లా అధ్యక్షుడు గాజర్ల, పరికి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కమలాపురం లో సోమవారం అంబెడ్కర్ 134వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబెడ్కర్ చిత్రపటానికి వివిధ సంఘాల నాయకులు గ్రామంలోని పెద్దలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదర్శ ప్రసాద్ కేక్ కట్ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ సమసమాజ నిర్మాణానికి, స్వేచ్ఛ సమాత్వం పెంపొందించడానికి అంబెడ్కర్ సిద్దాంతాలు ఉపయోగపడతాయన్నారు. బారత రాజ్యాంగ నిర్మాత,బారత తొలి న్యాయశాఖ మంత్రిగా ఎన్నో సేవలందించిన మహోన్నత వ్యక్తిని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రములో పల్లె నాగరాజు, శశి కుమార్,కోలా శివ, బి ఆర్ ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు తుక్కాని శ్రీనివాస్, పగడాల వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు పప్పు వెంకట్ రెడ్డి, గుల్ల గట్టు విజయ రావు, బిజెపి నాయకులు రామిడి సురేష్,యలవర్తి శ్రీనివాసరావు, గద్దల రఘు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, వివిధ కుల, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఆదర్శలో అలరించిన వార్షికోత్సవ వేడుకలు

- విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి
- తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్,మెడల్స్ అందజేత







**కాటారం,ఏప్రిల్ 14 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ హై స్కూల్ లో ఆదివారం రాత్రి నిర్వహించిన 36 వ వార్షికోత్సవ వేడుకలు అలరించాయి.విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి.విద్యార్థులకు ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను,మెడల్స్ ను తల్లిదండ్రుల సమక్షంలో పాఠశాల యాజమాన్యం వారు అందజేశారు.యూ కేజీ విద్యార్థులు ప్రీ స్కూల్ విద్యను పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అలరించాయి.ఈ సందర్భంగా ఆదర్శ విద్యా సంస్థ ల అధినేత జనగామ కరుణాకర్ రావు మాట్లాడుతూ..విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు.గత 35 ఏళ్లుగా గ్రామీణ ప్రాంతంలో ఉత్తమ విద్య ను అందిస్తూ ఎంతో మంది విద్యార్థులను దేశ విదేశాల్లో ఉన్నత స్థాయిలో నిలపడం జరిగిందని అన్నారు.ఈ సంధర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు మాట్లాడుతూ.. విద్యార్థుల కు చిన్నప్పటి నుండే విలువలతో కూడిన విద్య అవసరమని అన్నారు.విద్యార్థులు సంస్కృతి, సాంప్రదాయాలను తెలుసు కోవాలని అన్నారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని,చట్టాల ప్రాధాన్యత పై కూడా అవగాహన ఉండాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం పలు క్రీడల్లో,విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలు,సర్టిఫికెట్స్ అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ హైస్కూల్ కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్

# మహబూబాబాద్ ఆధ్వర్యంలో ఘన నివాళి






**మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 14 నవభూమి ప్రతినిధి:** భారత రాజ్యాంగ నిర్మాత, మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని రోటరీ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కోర్టు సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం క్లబ్ అధ్యక్షులు గూడూరు నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు, క్లబ్ వ్యవస్థాపక సభ్యులు వద్దుల సురేందర్ రెడ్డి, క్లబ్ కోశాధికారి జంగాల విజయ్ కుమార్, సభ్యులు భువనగిరి గుప్తా, నాల లక్ష్మీనరసింహారావు, శాంతన్ రామరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గూడూరు నాగేశ్వరరావు మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ భారతదేశ సామాజిక సమానత్వానికి, ఆర్థిక, రాజకీయరంగాలలో వెనుకబడిన తరగతుల అభివృద్ధికి నిలువెత్తు ఉదాహరణ. వారి ఆలోచనలు, ఆశయాలు ఈ రోజు యువతలో స్ఫూర్తిని నింపాలని, అందరం కలిసి వారి మార్గదర్శకత్వాన్ని పాటిస్తూ సమానత్వ సమాజం నిర్మాణంలో భాగస్వాములం కావాలని అన్నారు. ప్రజాస్వామ్యానికి గౌరవం, సమాజానికి సమానత్వం అనే మూల్యాలను బాబాసాహెబ్ అంబేద్కర్ తన జీవితకాలం అంతా ఆచరణలో పెట్టారని, ఆయన ఆలోచనలు ఈనాటి సమాజానికి మార్గదర్శిగా నిలుస్తున్నాయని, అంబేద్కర్ గారి జయంతిని కేవలం స్మరణార్థ దినంగా కాకుండా, సమాజంలో చైతన్యాన్ని రగిలించే ప్రేరణా పర్వంగా భావించి ఆ దిశగా పనిచేయాలని ఆయన అన్నారు.

# కుక్కల దాడిలో 30 గొర్రెలు మృతి



**మంగపేట, ఏప్రిల్ 14(నవభూమి):** మంగపేట మండలం కమలాపురం లోని గొర్రెల మంద పై సోమవారం తెల్లవారిజామున కుక్కలు దాడి చేసాయి. ఈ ఘటనలో 30గొర్రెలు మృతి చెందగా కొన్నిగొర్రెలకు పొట్టభాగంలో చిల్చినట్లు గొర్రెల వ్యాపారి రామోజీ వాపోయారు. గతంలో కూడ గొర్రెల మంద పై దాడి చేసి చంపాయి అని కుక్కల నియంత్రణ కు అధికారులు చర్యలు తీసుకోవాలి వ్యాపారి కోరారు. ఈ గొర్రెల మృతితో నాకు నాలుగు లక్షల నష్టం వాటిల్లిందని ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరారు.

# కమలాపురం బిల్ట్ కర్మాగారాన్ని పునః ప్రారంభించాలి

## యాజమాన్యం కార్మికులతో చేసుకొన్నా ఒప్పందం ప్రకారం బకాయిలు అన్నిటిని చెల్లించాలి

## మానవ హక్కుల వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా





**మంగపేట,ఏప్రిల్ 14(నవభూమి):**కమలాపురం బిల్ట్ కర్మాగారన్ని పునః ప్రారంభించాలి అని అర్హులైన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి అని యాజమాన్యం కార్మికులతో చేసుకొన్నా ఒప్పందం ప్రకారం బకాయిలు అన్నిటిని చెల్లించాలి అని మానవ హక్కుల వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వనపాకల దిలీప్ అన్నారు.ఏటూరునాగారం నుండి కమలాపురం బిల్ట్ ఫ్యాక్టరీ వరకు కార్మికులతో కలిసి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సంపదను ప్రైవేటు కంపెనీలకు అప్పజెప్పకుండా ప్రభుత్వాలే నడపాలని, అందుకే అంబేద్కర్ చూపిన మార్గంలో కమలాపురం బిల్ట్ ఫ్యాక్టరీని ప్రారంభించడానికి పోరాడాలని కార్మికులకు పిలుపునిస్తూ ఏటూరు నాగారం నుండి కమలాపూర్ ఫ్యాక్టరీ వరకు కార్మికులతో మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి పాదయాత్ర చేశామని వనపాకల దిలీప్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహానీయునికి ఘన నివాళులు అర్పించారు.భారతీయ సమాజానికి ప్రపంచానికి డాక్టర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుంది. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ గారి కృషి అమోఘం. దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానం. అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారు.అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దాంఅని అన్నారు.ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ,వనపాకల దిలీప్,రాష్ట్ర సహాయ కార్యదర్శి బాదావత్ రాజు,ఉపాధ్యక్షులు పద్మజ ,యాదగిరి, అధ్యక్షుడు కర్ణాటక సమ్మయ్య,ఉమ్మడి వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి సభ్యులు మండల యుగేందర్ పాల్గొన్నారు.

## కోర్టు సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వ విప్,

# ఎమ్మెల్యే, కలెక్టర్ ఘన నివాళులు

- ఆర్థిక,సామాజిక,రాజకీయ స్వేచ్ఛ హక్కుల కోసం పోరాడి సాధించిన మహోన్నతమైన వ్యక్తి
- పేదవాడి గొంతుక భారతరత్న - అంబేద్కర్
- ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్



**మహబూబాబాద్ టౌన్ ఏప్రిల్ 14, నవభూమి ప్రతినిధి:** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు మహబూబాబాద్ పట్టణంలో ఘనంగా జరిగాయి ఉదయం కోర్టు సెంటర్లో ఉన్న బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు,అనంతరం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూలు కులాలు, ఎస్సీ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, విశిష్ట అతిథిగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి భారత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు,ఈ సందర్భంగా రామచంద్రనాయక్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా మహోన్నతమైన భారత రాజ్యాంగాన్ని రచించి అందించిన గొప్ప వ్యక్తి మానవతావాది పేదవాడి గొంతుక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు,ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని సూచించారు, ఆయన రచనల ద్వారా భిన్నత్వంలో ఏకత్వం అనే నినాదంతో భారత దేశ చరిత్రలో పెను విప్లవాత్మక సంస్కరణలు చేపట్టిన అంబేద్కర్ అందరివారు అని అన్నారు,విశిష్ట అతిథి మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానం ద్వారా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని ఎస్సీ వర్గీకరణ దామాషా ప్రకారం వారి వారికి రిజర్వేషన్లను కేటాయించడం జరిగిందని అన్నారు తద్వారా ఎవరికి అన్యాయం జరగకుండా ఉంటుందని తెలిపారు, గతంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం దేశ రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేశాయని తెలిపారు,బహుజనులు అందరూ సమిష్టిగా ఉండి విద్య ఉపాధి వ్యాపార రంగాలలో అభివృద్ధి చెందాలని ఆయన కోరారు,వివిధ కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ భవన నిర్మాణం కోసం నిధులు స్థలం కేటాయించాలని సూచించారు,అనంతరం కులాంతర వివాహాలు చేసుకున్న భాగ్యశ్రీ, రాజేశ్వరి, స్వాతి, జ్యోతి దంపతులకు 2 లక్షల 50 వేల చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందించారు,ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి, గద్దె రామనరసయ్య, మెరుగు రవీందర్ గౌడ్ బృందాలు బహుజన, అంబేద్కర్పై పాటలు పాడారు, బి .ఆర్ అంబేద్కర్ బర్త్ డే కేక్ కట్ చేసారు,ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, ఎస్ డబ్ల్యు ఓ శివ భాస్కర్, డీఎస్పీ తిరుపతిరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్,కామా సంజీవరావు, పిల్లి సుధాకర్, గుగులోతు కిషన్ నాయక్, పరికి పండ్ల అశోక్, గుగ్గిళ్ళ పిరయ్య, కొండ్ర ఎల్లయ్య, తప్పెట్ల వీరన్న, సామేలు, దుడ్డేల రామ్మూర్తి, ఇనుగుర్తి సుధాకర్, పొన్నాల యుగేందర్, రామకృష్ణ, మంద శశి, బొడ్డు పెల్లి ఉపేందర్,





మందుల రఘు, పడిశాల వెంకన్న, చిరంజీవి, పట్ల మధు, సోమారపు వీరస్వామి, ఆంగోతు చందూలాల్, బోడ లక్ష్మణ్ నాయక్, రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, బానోతు హుస్సేన్ నాయక్, నాసర్, భీమా నాయక్, చిత్తాల సోమన్న, విజయలక్ష్మి, మీసాల సురేష్, చిట్టి మల్ల మహేష్, సురేష్, డాక్టర్ వివేక్, సిహెచ్ రాధా, పులి శ్రీను, మందుల మహేందర్, మునిగంటి వెంకన్న, కుర్ర మహేష్, యశోద భాస్కర్, మదన్ గోపాల్ లోయ, జిల్లా అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలి

- రైతు కుటుంబానికి బిఆర్ఎస్ అండగా ఉంటుంది
- మృతుని కుటుంబానికి 25లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి
- కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి
- ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు

**మంగపేట, ఏప్రిల్ 14(నవభూమి):** ఇటీవల కురిసిన భారీ వాడగళ్ళ వర్షనికి తన 15ఎకరాలు వ్యవసాయ పొలం మొక్కజొన్న, మిరప, పంటలు తీవ్రంగా నష్టం వాటిల్లడంతో మనస్థాపన కు గురై తన పంట పొలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఆ రైతు కుటుంబన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలి అన్నారు.మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలి అని అన్నారు. రైతు కుటుంబానికి బిఆర్ఎస్ అండగా ఉంటుందని మృతుని కుటుంబానికి 25లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి అని అన్నారు. అలాగే కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ,పిఎసిఎస్ చైర్మన్ తోట రమేష్, ములుగు జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవిందా నాయక్ , మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, జిల్లా నాయకులు తాటి కృష్ణ,కూర్బన్ ఆలీ, గోవిందారావుపేట మాజీ జడ్పీటీసీ తుమ్మల హరిబాబు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన



నరేందర్, పార్టీ నాయకులు చిట్టీమల్ల సమ్మయ్య , కర్రీ శ్యాంబాబు, గాదె శ్రీనివాస్ చారి, నరేందర్, యాలవర్తి శ్రీనివాస్ రావు, పిఎసిఎస్ డైరెక్టర్ సిద్ధంశెట్టి లక్ష్మణ్ రావు, గ్రామ కమిటీ అధ్యక్షులు ఉడుగుల శ్రీనివాస్ తుక్కని శ్రీనివాస్, పార్టీ నాయకులు, పూసల నర్సింహరావు,నిమ్మగడ్డ ప్రవీణ్,కర్రీ శ్రీను, నక్క యాకయ్య గౌడ్ ,మోహన్ రావు,బియ్యని శ్రీను, మంచాల నాగేందర్,, గౌని రమేష్, ముప్పారాపు సందీప్ ,కర్రీ రాంమోహన్,దుర్గం



ఏకాంతం,పంజాల సత్యనారాయణ,సోషల్ మీడియా వారియర్స్,గుడివాడ శ్రీహరి, పూజారి సతీష్, మునిగలా నరేష్,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యాలం నర్సింహారావు మృతి బాధాకరం

### అంత్యక్రియలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మంగపేట, ఏప్రిల్ 14(నవభూమి):**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ ఆదేశాల మేరకు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి సూచన మేరకు సోమవారం మంగపేట మండల మల్లూరు మోట్లగూడెం గ్రామ పంచాయతీకి చెందిన యాలం నరసింహారావు ఇటీవల ప్రకృతి వైపరీత్యంలో వడగండ్ల వాన కురవడం వల్ల పంట నష్టం ఏర్పడుతుంది అనే భయంతో మొన్నటి రోజు రాత్రి పురుగుల మందు తాగి హాస్పటల్లో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. హాస్పిటల్ ఖర్చులు ప్రభుత్వమే చెల్లించగా వారి స్వగ్రామం మోట్లగూడెంలో అంతక్రియలు నిర్వహించగా అంత్యక్రియల ఖర్చులకు నరసింహారావు భార్య లక్ష్మికి 15వేల రూపాయలను ఆర్థిక సహాయం అందించి చరవాణిలో ఆమెతో మంత్రి సీతక్క మాట్లాడుతూ నరసింగ రావు మృతి బాధాకరం రాష్ట్ర ప్రభుత్వం నుండి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేస్తూ అన్నివేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సెక్రటరీ పూజారి సమ్మయ్య , జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కాటబోయిన నరసింహారావు, మండల ప్రచార కార్యదర్శి ఎర్రగాని సురేష్, గ్రామ అధ్యక్షులు తాతినేని హరికృష్ణ, సీనియర్ నాయకులు బసరు కాని హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ స్టేడియంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

### కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ

**మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 14, నవభూమి ప్రతినిధి:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం ఉదయం 6:30 గంటలకు ఎన్టీఆర్ స్టేడియంలో కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్. వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వాకర్స్ అసోసియేషన్ గౌరవ సలహాదారు మైస నాగయ్య మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రపంచంలోనే అతి ప్రతిభావంతమైన వ్యక్తుల్లో ఒకరని, ఆయన అనేక దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి భారతదేశానికి సమానత్వం, న్యాయం, స్వేచ్ఛలకు ప్రాతినిధ్యం వహించే విశాల రాజ్యాంగాన్ని అందించారని ఆయన కృషివల్లే ఈరోజు మనం అనేక హక్కులు, స్వాతంత్ర్యాలను పొందగలుగుతున్నామని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను భావితరాలకు చేరవేయడమే మన బాధ్యత అని పేర్కొంటూ, ఈ దిశగా మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, ముఖ్య సలహాదారులు మైస శ్రీనివాస్, పెద్ది వెంకన్న, గూడూరు నాగేశ్వరరావు, రాచకొండ ఉపేందర్, ఎస్. శ్రీనివాస్ రెడ్డి, మద్దెర్ల రాజన్న, నరసింహారావు, దేవ్ సింగ్, మేడ వెంకటేశ్వర్లు, మధుసూదన్ రావు, ఏ. వెంకటేశ్వర్లు బిక్షం, ఎన్. దేవేందర్ రెడ్డి, వేముల రవీందర్, మురళి, డోలి వెంకటేశ్వర్లు, టీపీటీఎఫ్ రాష్ట్ర బాధ్యులు కవిత, జిల్లా అధ్యక్షుడు బి. రమేష్, రాష్ట్ర కౌన్సిలర్ చింతలపాటి శ్రీశైలం, రామలింగారెడ్డి, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



## మండల కేంద్రంలో ఘనంగా డాక్టర్.బి ఆర్ అంబేద్కర్

# జయంతి ఉత్సవాలు

- ◆ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం
- ◆ ప్రజలకు పిలుపునిచ్చిన దళిత సంఘాల నాయకులు



**కాటారం,ఏప్రిల్ 14 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో సోమవారం రోజున డాక్టర్.బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పలువురు నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు ఘనంగా అర్పించారు.పార్టీలకు అతీతంగా,కులాలకు మతాలకు అతీతంగా అంబేద్కర్ జయంతి వేడుకలను అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.కాటారం మండల అంబేద్కర్ సంఘం నాయకులు,దళిత సంఘాల నాయకులు, నేతకాని సంఘం నాయకులు,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలు,అధికారులు,అనధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,బీజేపీ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,బిఎస్పి పార్టీ నాయకులు,డివైఎఫ్ఐ నాయకులు,వ్యాపార వాణిజ్య సంస్థల నాయకులు,తదితర సంఘాల నాయకులు పాల్గొని డాక్టర్.బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.మండల రెవిన్యూ కార్యాలయంలో రెవిన్యూ సిబ్బంది తో కలసి తహసీల్దార్ నాగరాజు అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించాడు.అలాగె ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ అడ్డూరి బాబు వారి సిబ్బందితో కలిసి డాక్టర్.బి ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లు అర్పించారు.ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతూ..భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని దళిత సంఘాల నాయకులు ప్రజలకు పిలుపుని చ్చారు.భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134 వ జయంతి వేడుకల సందర్భంగా వివిధ పార్టీల నాయకులు అధికారులు దళిత సంఘాల నాయకులు హాజరయ్యారు.ముందుగా వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాల నేతలు,మైనార్టీలు,దళిత సంఘాల నాయకులు డాక్టర్. బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ సంఘం నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ... అంబేద్కర్ సామాజిక సంఘ సంస్కర్తగా గొప్ప మానవతా మూర్తి బహుజన రాజ్యాధికారం కోసం పాటుపడిన మహోన్నతమైన వ్యక్తి అని కొని యాడారు.అంటరానితనం,కులవివక్ష ,ఇతర సామాజిక అన్యాయాలను నిర్మూలించడానికి ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు. రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన హక్కులు మరియు న్యాయం అందాలన్నదే ఆయన ఆశయ మని ఆ ఆశయ సాధనకు అంబేద్కర్ సామాజిక న్యాయం మరియు సమానత్వం కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు.అంబేద్కర్ చదివే పాఠశాల లో ఎక్కడో మూలన కూర్చోబెట్టి నీరు దప్పికైతే కనీసం త్రాగడానికి మంచినీళ్లు కూడా ఇచ్చేవారు కాదన్నారు.నీల్లు త్రాగడానికి ఓ ఇంటి వద్దకు వెళ్లి మంచినీళ్లు ఇవ్వాలని అడిగితే పక్కన ఉన్న బురద గుంట చూపించి అక్కడ నీళ్లు తాగాలని ఆనాటి కాలంలో అంటరానితనం కులవివక్ష కారణంగా వెనుకబడిన కులంలో పుట్టిన అంబేద్కర్ లాంటి వాళ్లు ఎందరో ఎన్నో అవమానాలకు గురయ్యారని గుర్తు చేశారు.వీటిని దృష్టిలో పెట్టుకుని అంబేద్కర్ అన్ని రంగాల వారికి అన్ని హక్కులు,సమాన న్యాయం పొందాలన్న ఉద్దేశంతో రూపొందించిందే మన భారత రాజ్యాంగ మని తెలిపారు.ఒక వ్యక్తికి ఒక విలువ అన్ని రంగాల్లో ఉండాలని ఎక్కువ తక్కువ బేధాలు ఉండకూడదని ఆయన సిద్ధాంతం అన్నారు. మహారాష్ట్ర లోని రత్నగిరి జిల్లా అంబావాడ గ్రామంలో 1891 ఏప్రిల్ 14 న సుబేదార్ రాంజీ సక్పల్,భీమ్ భాయి దంపతులకు 14 వ సంతానంగా అంబేద్కర్ జన్మించారని తెలిపారు. అంబేద్కర్ ఐదేళ్ల వయసులోని ఆయన తల్లి భీం భాయి మృతి చెందడంతో ఆయన విద్యా మరాఠి స్కూల్లో కొనసాగిందన్నారు.14 సంవత్సరాల వయసులో అంబేద్కర్ రమాబాయి తో వివాహం జరిగింది.అంబేద్కర్ విద్యాభ్యాసానికి బరోడా మహారాజు సాయాజిరావు గైక్వాడ్ ప్రొఫెసర్ ముల్లులు ఎంతో తోడ్పాటు అందించారు.అమెరికా ఇంగ్లాండ్ తదితర దేశాల్లో విద్యను అభ్యసించి

























సుమారు 11 భాషల్లో ప్రావిణ్యుడు.ఆయన 64 భాషల్లో మాస్టర్ డిగ్రీ సంపాదించారు.అంబేద్కర్ లాంటి మహోన్నతమైన వ్యక్తి ఆశయ సాధన కోసం మనమందరం పాటుపడాలని పిలుపు నిచ్చారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా మనమంతా ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకుని ఆయన ఆశయాలను కొనసాగించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాటారం తహసీల్దార్ నాగరాజు, ఎంపిడిఓ అడ్డూరి బాబు,మండల ప్రత్యేక అధికారి నరేష్,గ్రామ పంచాయతీ కార్యదర్శి షేకీర్ ఖాన్,మండల పంచాయతీ అధికారి వీరస్వామి, కాంగ్రెస్,బీజేపీ,బిఆర్ఎస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,వివిధ దళిత సంఘాల నాయకులు,అంబేద్కర్ సంఘాల జిల్లా,మండల నాయకులు,దళిత సంఘాల నాయకులు,నేతకాని సంఘం నాయకులు,గ్రామ ప్రజలు,స్థానిక వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

### అంటరానితనం, కుల నిర్మూలన కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేసారు

### అంబేద్కర్ గారి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్



**మహబూబాబాద్ టౌన్ ఏప్రిల్ 14, నవభూమి ప్రతినిధి:** భారత రాజ్యాంగ నిర్మాత,దళిత హక్కులకు మార్గదర్శకుడు డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్ ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్యం నుండే కులవ్యవస్థను ఎదుర్కొంటూనే ఉన్నత విద్యను అభ్యసించి ఒక ప్రముఖ భారతీయ న్యాయవాదిగా,ఆర్థిక శాస్త్రవేత్తగా,రాజకీయ నేతగా, సంఘసంస్కర్తగా అంబేద్కర్ ఎదిగారని,అంటరానితనం,కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని,విదేశాలలో విద్యను అభ్యసించి ప్రపంచ దేశాలు ఆశ్చర్యపడేలా అతి పెద్ద ప్రజస్వామ్య భారత రాజ్యాంగాన్ని తన ఆద్వర్యంలో రచించి దిశానిర్దేశం చేశారని అన్నారు.స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి,బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచి నేటి యువతకు అదర్శంగా నిలిచిన మహానీయుడని కొనియాడారు.డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాల సాధన కోసం మనమంతా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ భాస్కర్, ఆర్.ఎస్.ఐ రాధా బాబు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

### గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపల్ ఎచ్.రాజేందర్

**కాటారం,ఏప్రిల్ 14 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల కళాశాలలో సోమవారం రోజున డాక్టర్.బి ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా కళాశాల ప్రిన్సిపల్ రాజేందర్ మాట్లాడుతూ డాక్టర్.బి ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరాడు.యుగకర్త అయిన అంబేద్కర్ పీడిత,అణగారిన ప్రజల కోసం చేసిన కృషి అజరామరణం,అహర్నిశలు కృషి చేసి అన్ని వర్గాల వారికి మేలు కలిగేలా రాజ్యాంగాన్ని రాసిన్నం విశ్వ వ్యాప్తం అయి,జ్ఞానికి ప్రతీకగా నేడు ప్రపంచం గుర్తించిందని అన్నారు.కాబట్టి విద్యార్థులు అందరూ వారి మార్గంలో నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎచ్. రాజేందర్,వైస్ ప్రిన్సిపాల్ మాధవి,జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ ఏం.వెంకయ్య, డిప్యూటీ వార్డెన్ఎ న్.నరేష్,పిఈటి ఎం.శ్రీనివాస్,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్

- జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదాలతో మార్మోగిన స్టేషన్ ఘనపూర్
- మాజీఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే,కడియం.శ్రీహరి
- గాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర
- నియోజకవర్గ కేంద్రంలో భారీ ర్యాలీ



**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 14** భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందించిన గొప్ప రాజ్యాంగం వల్లనే భారత దేశంలో నేటికి ప్రజాస్వామ్యం పదిలంగా ఉందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.ఏఐసిసి, పిసిసి ఆదేశాల మేరకు నిర్వహించిన జైబాపు జైభీమ్ జైసంవిధాన్ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి, జిల్లా కోఆర్డినేటర్ లకావత్ దన్వంతితో కలిసి ఎమ్మెల్యేకడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈసందర్బంగా సోమవారం గాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు జాతీయ జెండా చేత పట్టుకొని పాదయాత్రను నిర్వ హించారు.మహాత్మా గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘన%శీ%గా నివాళులుఅర్పించారు.అనంతరంఎమ్మెల్యే మాట్లాడుతూ, డా.బి ఆర్ అంబెద్కర్ భారత దేశానికి ఒక గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడని పేర్కొన్నారు. సామాజిక,ఆర్థిక, విద్య,రాజకీయాల్లో అందరికీ సమాన అవకాశాలు అందించ డానికి రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని తెలియజేసారు.రాజ్యాంగ%శీ% కల్పించిన రిజర్వేషన్లతోనే ఉపముఖ్యమంత్రి స్థాయికి ఎదగగలిగానని వెల్లడించారు. రిజర్వేషన్ల వల్లనే మనందరికి సమాన అవకాశాలు లభిస్తున్నాయన్నారు. దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయులు మన అందరి ఆరాధ్యదైవం డా.బిఆర్ అంబెద్కర్ అన్నారు. ప్రపంచ దేశాలన్నీ అంబెద్కర్ను ప్రపంచ మేధావిగా గుర్తిస్తే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆస్థాయిలో గుర్తించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మనువాదాన్ని, కుల వ్యవస్థను పాటిస్తూ మత విద్వేషాలను రెచ్చగొడుతు ఉన్నది కాబట్టే అంబెద్కర్ను గొప్ప నాయకుడిగా చూడలేకపోతున్నారని అన్నారు.భారత దేశంలో రోజు రోజుకు దళితులపై బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళలు, మైనార్టీలపై దాడులు పెరుగుతున్నాయన్నారు.గాంధీ, అంబెద్కర్ లాంటి వారిని కూడా అవమానిస్తున్నారని ఇది దేశానికి ఎంత మాత్రం మంచిది కాదని సూచించారు.అందుకే కాంగ్రెస్ పార్టీ జైబాపు, జైభీమ్,జైసంవిధాన్ కార్యక్రమానికి శ్రీకారం చూట్టారని స్పష్టం చేశారు. ఆంగ్లేయులతో అహింసా పద్దతిలో పోరాడి దేశానికి స్వాతంత్ర్యంతీసుకువచ్చినమహనీయులు మహాత్మాగాంధీకి మనదేశంలో ఈరోజున అవమానం జరుగుతుందని, ఇదిచాల దుర్మర్గమైన చర్య అన్నారు.బాపు వల్లనే దేశంలో ప్రజాస్వామ్యం ఫరడ విల్లుతుందని ప్రజలకు చెప్పేందుకే జైబాపుజైభీమ్ జైసంవి ధాన్ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అంబెద్కర్ పట్ల బీజేపీ ప్రభుత్వం అవ మానించే విధంగా వ్యవహరిస్తోందన్నారు. శ్రీరాముడు అందరికీ దేవుడే కానీ దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన అంబెద్కర్ కూడా దేవుడని స్పష్టం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దళిత,పేదవర్గాల వ్యతిరేక ప్రభుత్వమనిఆరోపించారు.రాజ్యాంగంలోని రిజర్వేషన్లనుబీజేపీప్రభుత్వం ఎత్తివేయాలని కుట్రలుచేస్తుందని మండిపడ్డారు.అంబెద్కర్ రచించిన రాజ్యాంగంపై దాడి జరుగు తుందని దీనికి వ్యతిరేకంగా మన మందరం కలసికట్టుగా కేంద్ర ప్రభుత్వ విపరీత వైఖరిని తిప్పి కొట్టాల్సిన అవసరం వుందన్నారు. జై బాపు జైభీమ్ జైసంవిధాన్ నినాదం ఒక పార్టీకో, ప్రాంతానికో సంబంధించింది కాదని ఇది బారతదేశ భవిష్యత్తుకు సంబంధించిన నినాదమని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే పేదలకు న్యాయంజరుగుతుందని, కాబాట్టే కాంగ్రెస్ పార్టీని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి చెప్పారు.బాపు,అంబెద్కర్ల గౌరవాన్ని కాపాడుకునే%శీ%దుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ ఒక్కో సైనికులుగా ముందుకు రావాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపు నిచ్చారు.ఈకార్యక్రమంలో పార్టీప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు అండగా ఉంటాం

- జిల్లావ్యవసాయ,ఉద్యాన వనశాఖ అధికారులు రామారావు నాయక్, శ్రీధర్లు

**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 14** జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాల మేరకు జిల్లాలోని చిల్పూర్, పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల, లింగాల ఘన్పూర్, తరిగొప్పుల,జనగామమండలాల్లోఆదివారం సాయంత్రం కురిసినఅకాలవర్షానికి,వడగండ్ల వానకు నష్టపోయిన మామిడి తోటలు, వరి పంటలను జిల్లా వ్యవసాయ, ఉద్యాన వన శాఖ అధికారులు రామారావు నాయక్, శ్రీధర్లు సోమవారం పరిశీలించి రైతులకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందిస్తా%శీ %అనిఆన్నారు.అనంతరం జనగామమండలం లోని పెంబర్తి,సిద్దంకిగ్రామాల్లో,లింగాల ఘన పురం మండలంలోని కళ్లెం గ్రామంలో పంట నష్టపోయిన రైతులతో సమావేశమై పంట నష్టవివరాలను జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదిస్తామని తెలియజేశారు.ఈక్రమంలో చిల్పూర్ మండలంలో వరి పంట 1010 ఎకరాల్లో, దేవరుప్పుల మండ లంలో వరిపంట 88 ఎకరాల్లో, మామిడి తోట4ఎకరాలతో కలిపిమొత్తం92 ఎకరాల్లో, జనగామ మండలంలో వరిపంట 2291 ఎకరాల్లో, మామిడి తోట 367 ఎకరాలతో కలిపి మొత్తం 2658 ఎకరాల్లో, కొడకండ్ల మండలంలోవరిపంట74ఎకరాల్లో, లింగాల ఘనపురం మండలంలో వరి పంట 240 ఎకరాల్లో,మామిడి తోట 125 ఎకరాల్లో, పాలకుర్తి మండలంలో వరి పంట 280 ఎకరాల్లో, తరిగొప్పుల మండలంలో వరి పంట 60 ఎకరాలతో కలిపి వరిపంట 4043 ఎకరాల్లో, అలాగే మామిడి తోటలు 496 ఎకరాల్లో మొత్తం4539ఎకరాల్లో పంటనష్టం వాటిల్లినట్లుగా ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి సమర్పించినట్లు తెలిపారు.అదే విధంగా రైతుల వారీగా పూర్తి సమగ్ర నివేదికను తయారుచేసి సమర్పించ వలసిందిగా వ్యవసాయ విస్తరణ అధికారులనుఆదేశించారు.ఈపర్యవేక్షణలో ఏడీఏ వసంత,ఏఓవెంకటేశ్వర్లు,వ్యవసాయ విస్తరణ అధికారి ప్రత్యూష, పాల్గొన్నారు.





## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలతో ఘననివాళులు

### ఆర్టీఏ మెంబర్, చిలువేరు.అభిగౌడ్



**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 14** డాక్టర్.బిఆర్ అంబెద్కర్ 134 వ జయంతి నందర్భంగాసోమవారం జనగామచౌరస్తాలో ఆయన విగ్రహానికి రీజినల్ ట్రాన్స్పోర్ట్ అధారిటీ (ఆర్టీఏ)మెంబర్ చిలువేరు. అభిగౌడ్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం అంబెద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి ఉత్సవాల కార్య క్రమంలోపాల్గొనీ మాట్లాడారు.ఈకార్యక్రమానికి ఆహ్వానించిన మేడ శ్రీనివాస్ , వెంకటస్వామిలతో పాటు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.అంబెద్కర్ లాంటి మహనీయుడు ఒక కులానికి మతానికి చెందిన వ్యక్తిగా కాకుండా అందరి వాడని, ఆయన జయంతి ఉత్సవాలను పండగలగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు.

## మహాముత్తారం మండలంలో ఘనంగా డా" బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

### పాల్గొన్న వివిధ ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు

**మహాముత్తారం ఏప్రిల్14 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, దళితుల ఆరాధ్య దైవం..భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని మండలంలోని వివిధ ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు ఘనంగా నిర్వహించాయి. ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు రామగిరి రాజు ప్రపంచ మేధావి అంబేద్కర్ గారికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహాముత్తారం మండల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గంధం రాజు, మండల కమిటీ నాయకులు పంగ సురేష్, పులియాల రాంబాబు, పంగ సురేందర్, రేణికుంట్ల సంతోష్, పులియాల సురేష్, వావిళ్ళ మధుకర్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు పక్కల సడవలి భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్ దళితుల ఆరాధ్య దైవం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా మహాముత్తారం మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కమిటీ నాయకులు బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహనీయుని ఆశయాలను కొనసాగించాలి





జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా.షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 14** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అడుగుజాడలలో నడునన్నా ఆమహానీయుని ఆశయాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కోరారు.సోమవారం బస్టాండ్ సెంటర్ వద్ద డా,బి ఆర్.అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకుని జిల్లా షెడ్యూల్డ్ కులముల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డి.సి.పి.రాజమహేంద్ర నాయక్, ఏ.సి.పి. నితిన్ చేతన్,ఆర్డీఓ గోపిరామ్‌లు కలసి ఆమహనీయుని విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగానివాళు లర్పించారు.అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు సమర్పించి నివాళు లర్పించారు.సభనుజ్యోతిప్రజ్వలతో ప్రారంభించారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి పండుగ వాతావరణం కల్పించారు. డాక్టర్ లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో అసాధారణ ప్రతిభాశాలి అంబేద్కర్ పుస్తకాన్ని ఆవిష్క రించారు.ఉత్సవ కమిటీ అధ్యక్షులు పారనంది వెంకటస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈసమావేశంలో కలెక్టర్ ముఖ్య అతిధిలుగా పాల్గొని మాట్లాడారు.భారత రాజ్యాంగ నిర్మాత, షెడ్యూల్ కులముల మార్గదర్శకులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలు,ఆశయాలుస్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ప్రపంచంలో చిన్న చిన్న దేశాలు సాధించని స్వేచ్ఛ భారతదేశం సాధించిందంటే అది డాక్టర్ అంబేద్కర్ కృషి అన్నారు.అన్నిదేశాలనుండి స్వీకరించిన అంశాలతో రాజ్యాంగం రూపొందించడం జరిగిందని, మేధావుల ఆలోచనల వలననే మనం ఈ రోజు ప్రజాస్వామ్యంతో స్వేచ్ఛ, స్వతంత్ర్యాన్ని అనుభవిస్తూ ఆనందంగా జీవిస్తున్నామన్నారు.ఉన్నత భావాలతో రచించిన రచనలు ప్రతిఒక్కరినీ ఆకట్టుకొని, జీవితాలను ప్రభావితంచేశాయన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద ప్రజలు కడుపునిండా భోజనం చేయాలని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్నరకం బియ్యం పంపిణీ కార్యక్రమంలో స్వయంగా పాల్గొని లబ్ధి దారుల ఇంటికి వెళ్లి భోజనం చేయడం జరిగిందన్నారు, వారి కుమారుడు ఉన్నత విద్య అభ్యసించడం అంబేద్కర్ రచించిన రచనలే కారణమన్నారు. అలాగే రాజీవ్ యువ వికాస పథకం ప్రవేశపెట్టి నిరుద్యోగ యువతకు ఉపాధికల్పించాలని, ఆర్థికా అభివృద్ధికి బాటలు వేయాలని అర్హులైన వారినుండి దరఖాస్తులు కోరుతున్నదన్నారు అత్యధికంగా రుణాలు పొంది జీవనోపాధికి మార్గం సుగమంచేసుకోవాలని అందివచ్చిన ఈసదవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగాబలోపేతంకావాలన్నారు.జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ,రాజ్యాంగం స్వేచ్ఛను సమానత్వాన్ని ప్రసాదించిందని,సమాజంలో ప్రజలందరూ ఆనందంగా జీవించేందుకు రాజ్యాంగం దోహదపడిందన్నారు. పేదలకు అండగా ఉంటానని,అంబేద్కర్ ఆలోచనలు, ఆశయ సాధనకు కట్టుబడి ఉంటానని, ఐక్యతతో మనమందరం ముందడుగు వేయాలన్నారు.విద్యనే అభివృద్ధికి పునాది అని,ప్రతిఒక్కరూ గ్రహించాలన్నారు. ఏఅవ కాశాలు లేని రోజుల్లోనే అంబేద్కర్ ఎన్నో అవాంతరాలు అధిగమించి ఉన్నత విద్య అభ్యసించారంటేప్రతిఒక్కరూ ఆలోచించాలి అని,వారు అందించిన అవకాశాలను విని యోగించుకొని ఉన్నత విద్యావంతులుగా ఎడగాలన్నదే కోరిక అన్నారు.అనంతరం సహపంక్తి భోజన కార్యక్రమాన్ని నిర్వ హించారు.ఈకార్యక్రమంలో ఆర్డీఓ గోపిరామ్, జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి డాక్టర్ విక్రమ్ కుమార్, ఎస్సి కార్పొరేషన్ ఈడీ మాధవి లత,ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు కందుకూరి ప్రభాకర్, దూసరి ధనలక్ష్మి, బానోతు ధర్మ భిక్షం,ప్రధానకార్యదర్శి కన్నారపు శివశంకర్, బొట్ల.శేఖర్,గద్దల కిషోర్,గద్ద సాయికుమార్, ఉత్సవకార్యదర్శి గజ్వేల్లి ప్రతాప్, పాల మాకుల.జితేందర్,పత్రినరసయ్య,వాంకుడోత్ అనిత, బక్క శ్రీను, కోశాధికారి సుద్దాల కుమార్స్వామి,సహాయ కోశాధికారి, బత్తిని యాదయ్య సమన్వయ కమిటీ డాక్టరు పి సుగుణాకర్ రాజు, డాక్టర్ సిహెచ్ రాజమౌళి,పసుల ఎటేల్, డాక్టర్ కృష్ణ, డాక్టర్ లింగమూర్తి, డాక్టర్ లక్ష్మీనారాయణనాయక్, డా,వంశీ,డా,బాలాజీ,డాక్టర్ కరుణాకర్రాజు, నీర్మల రాములు, గిరిమల్లె రాజు, బోట్ల నర్సింగరావు, డాక్టర్ ప్రీతి దయాల్, గద్దల నరసింగరావు ,గదపాక రామ్ చందర్, మల్లిగారి రాజు, మల్లి గారి మధు, నక్క సురేష్, జోగు ప్రకాష్, రాగల్ల ఉపేందర్, పైసా రాజశేఖర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గిరిమల్ల రాజు, ఉపాధ్యక్షుడు బొట్ల రమేష్, బొల్లపల్లి శ్రీనివాస్, ఇండియన్ కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జనగామ జిల్లా అధ్యక్షుడు పులి శేఖర్, ప్రతినిధులు, నాయకులు,పోలీస్అధికారులు, టిఎస్ఎస్.కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## బిసిల కోసం మన ఆలోచన సాధన సమితి

**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రిల్ 14:** బి సి ల అభ్యున్నతి కొరకు మన ఆలోచన సాధన సమితి పని చేస్తుందని బి సి కుల సంగాల జనగామ జిల్లా సమన్వయ కర్త కన్న పరశురాములు అన్నారు. బిసి ల కోస%శీ% నేడు మంగళవారం ఎగ్జిబిషన్ గ్రౌండ్ హైదరాబాద్‌లోఏర్పాటు చేసినమనఆలోచన సాధన సమితి ఆవిర్భావ సభకు సంబందించినపోస్టర్, కరపత్రాలను జిల్లా కేంద్రంలో సోమవారం ఆవిష్కరించారు. ఈసందర్బంగా పరశురాములుమాట్లాడుతు బిసిల సామాజిక, ఆర్తిక ,రాజకీయ,సాంస్కృతిక హక్కుల సాధన కోసం ఉద్య మిస్తున్న కటకం నర్సింగరావు నేతృత్వంలో ప్రారంభిస్తున్న మనఆలోచనసాధన సమితిని బిసిలు అందరూస్వాగతించి సహకరించాలి అని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో వివిధ బిసి కులసంఘాలయువనాయకులు మామిండ్ల ఆంజనేయులు,సిద్ధంశివకుమార్, పిట్టల సురేష్ ముదిరాజ్,గునిగంటి రామ కృష్ణ, గుజ్జుల కుమారస్వామి కాగితాల అజయ్ సాగర్, నోముల శ్రావణ్, నవీన్ కుమార్, ఈశ్వర్ సాయి తదితరులు పాల్గొన్నారు.



# డా. బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

## గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఆర్గనైజర్ పులియాల రాజు



**మహాముత్తారం ఏప్రిల్ 14 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలోని తెలంగాణ స్టేట్ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్ ఆదేశాల మేరకు రాష్ట్ర ఆర్గనైజర్ పులియాల రాజు ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జయంతి ఉత్సాహాలు నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ... అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని, భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం మహాముత్తారం మండల అధ్యక్షుడు %వీణ% పసియోద్దీన్, మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాస్, పుల్యాల సాగర్, రజనీకాంత్, గ్రామ సిబ్బంది ఎల్లమ్మ, నరేష్, పోచయ్య, రాజమల్లు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన రాపాక

**మహాముత్తారం ఏప్రిల్ 14 నవభూమి:** జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి అద్వర్యంలో అంబెద్కర్ 135 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణ మూర్తి,కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోమమల్లయ్య,మండల ప్రధాన కార్యదర్శి భైరు భార్గవ్,కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు గుగ్గిళ్ల ఆదినారాయణ, కామరపు సునీల్,నారగొని ఎల్లయ్య,ఎస్సీ సెల్ అధ్యక్షులు గాదెపాక భాస్కర్,యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు మాదాసు హరీష్ గౌడ్,బుర్క కుమార స్వామి,పసులాది ఐలయ్య,ఐలమ్మ మార్కెట్ డైరెక్టర్ పసులాది చిన్న యాకన్న,పసులాది ప్రశాంత్,గోళ్ళూరి సురేష్,గడ్డం వరుణ్ బాబు,మహేష్ గౌడ్,కంజర్ల ప్రవీణ్,సాగర్ కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు, బహుజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# బూర్గు రవిని మెమొంటోతో సన్మానించిన మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి

**స్టేషన్ ఘన్పూర్ నవభూమి ఏప్రిల్ 14** మండలంలోని తాటికొండ గ్రామానికిచెందిన కళాకారుడు సమాజానికి ఉపయోగపడే వివిధరకాల పాటలు రాసి పాడినటువంటి బూరుగు రవి గౌడ్ ను సోమవారం మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి శాలువాతో మెమొంటోతో ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామానికి చెందిన రవి వివిధ రకాల పాటలు పాడుతూ జిల్లా,రాష్ట్రస్థాయిలో పేరుగాంచి నందుకు ప్రత్యేక%శీ%గా అభినందిస్తూ‌ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.ఆ%శీ%బేద్కర్135వజయంతి సందర్భంగా గ్రామకళాకారుడు బూరుగు రవి గౌడ్ను ఘనంగా సన్మానించడం జరిగిందని అన్నారు.రాబోయే రోజుల్లో సమాజానికి ఉపయోగపడే పాటలు పాడుతూ గ్రామానికి మంచిపేరు తీసుకు రావాలని అన్నారు. ఈసందర్భంగా వైస్ ఎంపీపీ మాజీ చల్ల సుధీర్ రెడ్డికి, తాటికొండ గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.



# రాజ్యాంగ పరిరక్షణకై జై బాపు జై భీమ్ జై సంవిధాన్

## చిల్పూర్ గుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు



**స్టేషన్ ఘన్పూర్ నవభూమి ఏప్రిల్ 14 :** జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదం గొప్ప నినాదం అని బాపును,అంబేద్కర్ ను గౌరవించుకోవాలని, రాజ్యాంగాన్ని కాపాడు కోవలని, రాజ్యాంగ పరిరక్షణకై జై బాపు, జై భీమ్ జైసంవిధాన్ కార్యక్రమమని శ్రీబుగులు వెంకటేశ్వరస్వామి దేవస్థానచైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు అన్నారు. ఏఐసిసి,పిసిసి, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరిల ఆదేశాల మేరకు నిర్వహించిన జైబాపు,జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమంలో చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు పాల్గొన్నారు.ఈసందర్బంగా చిల్పూర్ మం డలంలో జాతీయ జెండా పట్టుకొని ర్యాలీ, పాదయాత్ర నిర్వహించారు.అనంతరం మహాత్మాగాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ బిఆర్ అంబెద్కర్ పట్ల బీజేపీప్రభుత్వం అవమానించేవిధంగా వ్యవహరిస్తోందన్నారు. శ్రీరాముడు అందరికీ దేవుడే కానీ దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన అంబెద్కర్ కూడా దేవుడని స్పష్టం చేశారు. కేంద్రంలోని బీజేపీప్రభుత్వం దళిత ,పేదవర్గాల వ్యతిరేక ప్రభుత్వమని ఆరో పించారు. రాజ్యాంగంలోని రిజర్వేషన్లను బీజేపీప్రభుత్వం ఎత్తివేయాలని కుట్రలు చేస్తుందని మండిపడ్డారు.అంబెద్కర్ రచించిన రాజ్యాంగంపైదాడిజరుగుతుందని దీనికి వ్యతిరేకంగా మనమందరం కలసి కట్టుగా కేంద్రప్రభుత్వ విపరీత వైఖరిని తిప్పి కొట్టాల్సిన అవసరం వుందని పేర్కొన్నారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదం ఒక పార్టీకో, ప్రాంతానికో సంబంధించింది కాదని ఇది బారతదేశ భవిష్యత్కు సంబంధించిన నినాదం అని వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీ ద్వారానే పేదలకు న్యాయంజరుగుతుందని, కాంగ్రెస్ పార్టీని కాపాడుకోవాల్సిన అవసరం ఉందనిచెప్పారు.బాపు,అంబెడ్కర్గౌరవాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల%శీ%దరూ ఒక్కో సైనికులుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో నాయకులు గడ్డమీది సురేష్ కుమార్,బూర్ల శంకర్, బొమ్మిశెట్టి బాలరాజు, ఏదునూరి రవీందర్, పేరాల సుధాకర్, మారబోయిన ఎల్లయ్య, ఇల్లందుల విజయ్, రత్నాకర్ రెడ్డి, జీడి ఆనందం పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా కొనసాగిన జై బాపు, జై భీమ్,

# జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం

**మహాముత్తారం ఏప్రిల్ 14 నవభూమి:** మహాముత్తారం మండలంలోని జీలపల్లి, కొర్లకుంట, మాదారం, గ్రామలలో ఏఐసీసీ మరియు టీపీసిసి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సూచన మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం గ్రామ వీధుల్లో తిరుగుతూ -జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ యొక్క సందేశం ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతు...మహాత్మాగాంధీ, అంబేద్కర్,రాజ్యాంగాన్ని గౌరవించుకుందామని ఈ మూడు సూత్రాల మీద దేశం మొత్తం కార్యక్రమం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ బెల్లంకొండ కిష్టయ్య, రాష్ట్ర ఎలక్షన్ క్యాంపెనింగ్ జాయింట్ కన్వీనర్ ఇనుకొండ వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు లింగమల్ల శారద దుర్గయ్య, మడిపల్లి సమ్మయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గంట్ల దేవేందర్ రెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు సుజాత, మండల పార్టీ సెక్రెటరీ మోత్కూరు రవి, మండల ప్రధాన కార్యదర్శి మేకల మల్లయ్య, బీసీ సెల్ మండల ఉపాధ్యక్షుడు ముక్కెర రాజు, కొర్లకుంట మాజీ సర్పంచ్ రామ్ నారాయణ గౌడ్, కొర్లగుంట గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీను, మాదారం గ్రామ శాఖ అధ్యక్షుడు, సమ్మయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మార్క బాబు, చిటూరి అశోక్,గోక శ్రీను, ముక్కెర వెంకటస్వామి, బుల్లెడ్ల వెంకటయ్య, అంబాల మల్లేష్, మేడిపల్లి మల్లయ్య, రాజమ్మయ్య, మంచినీళ్ల వెంకటయ్య, నూకల రవి,ప%శీ%తకాని లక్ష్మయ్య, పంతకాని సమ్మయ్య, అత్కూరి వెంకటి.. మహిళా నాయకురాలు, పాయం సత్యక్క, యువజన కాంగ్రెస్ నాయకులు, హత్కర్ రాకేష్, గావిడి నరేష్, కొడుపే రాజు, మారుపాక రాజేంద్రప్రసాద్, కొండ గొర్ల అశోక్, సతీష్, సంతోష్, విగ్నేష్, వంగల శ్రీనివాస్ , అరవింద్, శివకుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# రాజ్యాంగ పరిరక్షణే మనందరి ధ్యేయం



**మలహర్ రావు/మహాముత్తారం ఏప్రిల్ 14 నవభూమి:** మలహర్ రావు మండలంలోని పెద్దతుండ్ల గ్రామంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు అంబేద్కర్ కమిటీ నాయకులు కందుగుల రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బండ శ్రీకాంత్ పటేల్, బీఎస్పి మండల అధ్యక్షులు నక్క మహేష్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... డా" బీఆర్ అంబేద్కర్ బడుగు బలహీనుల కోసం చేసినటువంటి సేవలను స్మరించుకుంటూ అక్కడికి వచ్చినటువంటి యువకులకు తెలియజేయడం జరిగింది. రాజ్యాంగ పరిరక్షణ మనందరి ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీ సభ్యులు కందుగుల జీవన్, ప్రసాద్, రత్నాకర్ మరియు నారా రవికుమార్, సమ్మయ్య, సంపత్, మంత్రి ప్రభాకర్ మరియు బిజెపి నాయకులు పాల్గొనడం జరిగింది.

# గూడూరులో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 14** జిల్లాలోని పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో అంబేద్కర్ సెంటర్లో గూడూరు గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గుగ్గిళ్ల ఆదినారాయణ ఆధ్వర్యంలో..135 వ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ బొబ్బాల అశోక్ రెడ్డి,పాలకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అంబేద్కర్ గూడూరు ఉపాధ్యక్షులు గుండె బాబు, గుగ్గిళ్ళ కుమార్, గుగ్గిళ్ళ అశోక్, మునిగే నరేష్, చెరుపల్లి అశోక్, గోదారి శీను, అధ్యక్షులు చెరుపల్లి విజయ్ కుమార్ కార్యదర్శి,దుబ్బరాజు కోశాధికారులు,యాకయ్య గుగ్గిళ్ళ,దండు ఎల్లయ్య, చెరుపల్లి యాదగిరి స్వామి, గుగ్గిళ్ళ రామస్వామి,మెడ కుమార్,చెరుపల్లి సురేష్, బాబు,వివిధ హెూదాలలో ఉన్న అంబేద్కర్ సంగం నాయకులు పాల్గొన్నారు.

# వేటగాళ్ల ఉచ్చులకు బలైన ఎలుగుబంటి

**మహాముత్తారం ఏప్రిల్ 14 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం పెగడపల్లి రేంజ్ పరిధిలోని యత్నారం అటవీ ప్రాంతంలో ఎలుగుబంటి వేటగాళ్లు వేసిన విద్యుత్ తీగలకు తగిలి చనిపోయిన సమాచారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అనంతరం వేటగాళ్లు ఎలుగుబంటి మాంసాన్ని, కాలి గోర్లను నరికి తీసుకెళ్లినట్లుగా సమాచారం. ఘటన జరిగి రెండు రోజులైనా అటవీ శాఖ అధికారులు కనీసం అటువైపు రాకుండా నిర్లక్ష్యం వహించారని యత్నారం గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై భూపాలపల్లి డిఎఫ్ఓ నవీన్ రెడ్డిని వివరణ కోరగా విచారణ నిర్వహిస్తున్నామని తెలిపారు.



# భారతదేశ దశ దిశ దిక్సూచి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

## జెరిపోతుల సుధాకర్ మాదిగ



**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 14** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని స్టేషన్ ఘనపూర్ మండలంలోని చాగల్లు గ్రామంలో చేపూరి ప్రభాకర్ మాదిగ ఆధ్వర్యంలో సోమవారం ఆయన విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేరి పోతుల సుధాకర్ మాదిగ పాల్గొని మాట్లాడారు..ప్రపంచ దేశాల్లో శక్తివంతమైన దేశంగా భారతదేశం నిలబడ్డది అంటే బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగమే కారణమని కొనియాడారు... ఈభారతదేశానికి దశదిశ దిక్సూచి రాజ్యాంగమే అని రాజ్యాంగాన్ని కేంద్ర ప్రభుత్వ పాలకపక్షాలు పలుమార్పులు చేస్తూ రాజ్యాంగాన్ని వారి అవసరాలకు అనుగుణంగా మార్పులు చేస్తున్నారని ఇది ఇలాగే కొనసాగితే కేవలం రాజ్యాంగం మాత్రమే బలహీనపడడమే కాకుండా ఈదేశమే బలహీనపడుతుందని హెచ్చ రించారు.కాబట్టి రాజ్యాంగ పరిరక్షణకు ప్రజలు ప్రజాస్వామిక వాదులు యువకులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలు బాబా సాహెబ్ అంబేద్కర్ కలలుకన్న రాజ్యాధి కారం కోసం దిశగా కృషిచేయాలని,రాజ్యాధి కారంలోకి రాని జాతులు అంతరించి పోతాయని ఆమహనీయుడు అన్న మాటలను మరొక్కసారి గుర్తు చేశారు.ఇట్టి కార్యక్రమంలో చాగల్లు గ్రామ దళిత నాయకులు చేపూరి రాజశేఖర్ మాదిగ, బాస్కుల సురేష్ మాదిగ, దండు నాగరాజు మాదిగ,దైద లెనిన్ మాదిగ,ఎంఆర్పిఎస్జిల్లా మండల నాయకులు నలిమెల.నాగరాజు మాదిగ, చాడ ఏలియా మాదిగ, గాదే శ్రీధర్ మాదిగ, గుర్రం అశోక్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండలఅధ్యక్షులు గుర్రం నవీన్ మాదిగ ,గాదె రామచంద్రం మాదిగ, భాస్కుల ప్రవీణ్ మాదిగ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాయపర్తి మండల కేంద్రంలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



**రాయపర్తి ఏప్రిల్ 14 (నవ భూమి )** రాయపర్తి మండల కేంద్రంలో ని చౌరస్తా వద్ద ఉన్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద.భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా.మైలారం నుండి రాయపర్తి వరకు భారీ ఎత్తున బైక్ లతో ర్యాలీ గా, వచ్చి డప్పు చప్పులతో స్వాగతం పలుకగాస్థానిక విగ్రహ కమిటీ అధ్యక్షులు ఐత రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొని అ మహనీయుని విగ్రహనికి పూల మాల వేసి నివాళ్లు అర్పించిన.రాష్ట్ర మాజీ మంత్రిఎర్రబెల్లి దయాకర్ రావు మరియు చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుబి పరుపటి శ్రీనివాస్ రెడ్డి మరియు రాయపర్తి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్, మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, కుందూరు రామ్ చంద్రా రెడ్డి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్,యూత్ నాయకులు ఉబ్బని సింహాద్రి, ఐత జంపి మండల పార్టీ ముఖ్య నాయకులు బద్దం వేణుగోపాల్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, పెరటి యాదవ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, చిల్వేర్ సాయి గౌడ్, చెడుపాక కుమార్, చందు సతీష్, ఎండి అష్రాఫ్ అలీ, ఎండి అష్రఫ్ ఎండీ యూసఫ్, కిరణ్, సాయి కిరణ్, నేతవత్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎర్రబెల్లి విగ్రహావిష్కరణ

## మాజీమంత్రి బీఆర్ఎస్ నేత ఎర్రబెల్లి దయాకర్ రావు



**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 14** జనగామ జిల్లా దేవరుప్పుల మండల కేంద్రంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అంబెద్కర్ విగ్రహాన్ని బహుజన కుల సంఘాల చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు.అంబెద్కర్ విగ్రహావిష్కరలో కులసంఘాలకు పోలీసులకు మధ్య తోపులాటలో కూడా అంబెద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఎర్రబెల్లి దయాకర్ రావు నివాళులు అర్పించారు.

# సెలవు దినాలలో సైతం దరఖాస్తులు స్వీకరించిన ఎంపిడిఓ కార్యాలయం



**మహాముత్తారం ఏప్రిల్14 నవభూమి:** రాజీవ్ యువ వికాసం పథకం యొక్క దరఖాస్తులను మూడు రోజులు సెలవులు ఉన్నప్పటికీ ఎంపిడిఓ ఆఫీస్ సిబ్బంది అందుబాటులో ఉండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ బి. మల్లయ్య, జూనియర్ అసిస్టెంట్ ఎండి ఫక్రుద్దీన్, టైపిస్ట్ ఎస్. రవిశంకర్, సబార్డినేట్ లు నదీమ్, అనిల్ కుమార్లు పాల్గొన్నారు.

# పాలకుర్తి జర్నలిస్టుల అద్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి

**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 14** జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలో పాలకుర్తి ప్రెస్ కార్యదర్శి చెరిపెల్లి అశోక్ కుమార్ మహర్షి ఆధ్వర్యంలో, భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని మండల కేంద్రంలోని అంబెద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమం లో, ప్రెస్ క్లబ్ కోశాధికారి కొత్తకొండ వాసు, గౌరవ అధ్యక్షులు మాసంపల్లి నాగయ్య, తోడేటి ఆంజనేయులు (పబ్లిక్ టీవీ) ఎడవెల్లి యాకన్న (భారత్ టుడే ఎలక్ట్రానిక్ మీడియా) గిరగాని సుధాకర్ (సిటీ టైమ్స్) వన్నాల ధనుంజయ (నేటి ధాత్రి ) బండిపెల్లి మధు (మనం) గాదేపాక కిరణ్ (జనం న్యూస్) గజ్జి సంతోష్ కుమార్ (సూర్య) ఉదయ్ భాస్కర్ (నవభూమి) తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

